


**విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
### నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 02 డిసెంబరు, 2024 | పేజీలు : 4





## 2కె రన్ ప్రారంభం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా జిల్లా యువజన క్రీడల కార్యాలయ ఆధ్వర్యంలో ఆది వారం నల్లగొండలో 2కె రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్ రెడ్డి టార్చ్ వెలిగించి ప్రారంభించారు. అనంతరం క్రీడల అధికారి సిహెచ్ విష్ణుమూర్తి గౌడ్ మాట్లాడుతూ టూ రన్ ని ఆర్డీవో టార్చ్ వెలిగించి ప్రారంభించారని ఈ రన్ ఎన్జీ కాలేజీ గ్రౌండ్ నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అధ్యక్షులు కుంభం నర్సిరెడ్డి , ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ డి విమల, సాఫ్ట్ బాల్ సెక్రెటరీ నాగి రెడ్డి ,అథ్లెటిక్ సెక్రెటరీ శంభు లింగం , వాలీబాల్ సెక్రెటరీ నాగ రాజు, హాకీ సెక్రెటరీ ఇమామ్ కరీం, వ్యాయామ ఉపాధ్యాయులు కోచ్ నారాయణ ,యావర్ క్రీడాకారులు కార్యాలయ సిబ్బంది సూప రిటెండెంట్ కిరణ్ కుమార్ ఎండి నజీరుద్దీన్ పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు ,చట్టంపై జాప్యం

**ప్రజాపక్షం/ నల్లగొండ:** ఢిల్లీలో ఈనెల 6, 7, 8 తేదీలలో జరిగే భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ )22వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నల్లగొండ నియోజ కవర్గం ఇంచార్జి పబ్బు వీరస్వామి మహిళా లోకానికి పిలుపునిచ్చారు. స్థానిక మగ్దూమ్ భవన్ లో మహిళా సమాఖ్య నాయకురాలతో కలిసి జాతీయ మహాసభల కరపత్రలను విడు దల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టం చేయడంలో క్షమించడానికి జాప్యం చేయడం వల్ల మహిళలపై నిత్యం ఏదో ఒకచోట హత్యలు,అత్యాచారాలు,ఘోరాలు దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలలో మహిళా రిజర్వేషన్ చట్టం



2023న సవరించి శరతులను తొలగించి తక్ష ణమే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జి పుట్ట సుజాత మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే భారత మహిళా సమాఖ్య మహాసభ లను విజయవంతం చేయాలన్నారు. పాల కులు మహిళల పట్ల ఓట్ల కోసం చూపించే ప్రేమ తప్ప ఏ హామీ అమలు కావడం లేదని విమర్శించారు కార్యక్రమంలో జి విజయ, మాదవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడిని కోల్పోయాం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** పేద ప్రజలు, గుడిసవాసుల పక్షాన ఎర్రజెండా అండతో నిరంతరం పోరాటం చేసే ఉద్యమ నాయ కుడు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి,వ్యవ సాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ అకాలమరణం ప్రజా ఉద్యమా లకు తీరనిలోటుఅని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. హైదరా బాద్ పార్టీ ఆఫీసు మగ్దూం భవన్‌లో అమర జివి బాలమలేష్ పార్థివ దేహానికి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పల్లా నరసింహా రెడ్డి తో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి



అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## వన భోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాసం ముగింపు సందర్భంగా ఆది వారం నిర్వహించిన వన భోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం



పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అందరితో కలిసి వన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొంపల్లి విజయనందం, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గోదాసు పృద్వీరాజ్, గుత్తా నరసింహారెడ్డి, బత్తుల కృష్ణగౌడ్, కొంపల్లి నవీన్, రామిని రమేష్, తమ్మిశెట్టి సందీప్, ఉప్పు శ్రీను, ప్రకాష్, కొత్తమాసు నవీన్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** మైనార్టీ గురుకుల పాఠశా లల్లో విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలని విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం జిల్లా



విద్యాధికారి అశోక్, ఆర్డీఓ సూర్యనారాయణలతో కలిసి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను బృందం సభ్యులతో కలిసి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలు, గురుకుల విద్యాసంస్థల స్థితిగతులను మెరుగుపర్చేందుకు కృషి చేస్తామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులు, హాస్టల్ భవనం, వంటగదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా ధికారి సలీం షరీఫ్, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జనార్ధన్, శ్రావణ్ కుమార్, ప్రిన్సిపల్ మాధురి శర్మ పాల్గొన్నారు.

# రైస్‌మిల్లులతో... నిత్యం నరకమే



### బూడిద, దుమ్ముతో నిండుతున్న నివాసాలు
### ఊపిరితిత్తులు,చర్మవ్యాధుల బారిన పడుతున్న ప్రజలు
### పట్టించుకోని పాల్యూషన్ కంట్రోల్ బోర్డు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నిత్యం రద్దీగా ప్రయాణికులు తిరిగే రహదారి.... ఆవైపు ఒక్క నిమిషం ప్రయాణం చేయా లన్నా అనంత లోకాలకు వెళ్ళే మార్గంగా మారుతుంది. వివరాలలోకి వెళితే సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్ట ణంలోని మిర్యాలగూడ రోడ్‌కు ఇరువైపులా ఉన్న రైస్‌మిల్లు లతో ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు. రైస్‌మిల్లుల నుండి వచ్చే దుమ్ము,ధూళి,బూడిద, వరిపొట్టు లతో వాహనదా రులు,ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. పట్టణంలోని ఎన్ ఎస్‌పి క్యాంపు, చింతలబజారు, సీతారాంనగర్,టీచర్స్‌కా లనీ, ఎన్‌టిఆర్‌నగర్,శ్రీనగర్‌కాలనీలలోని నివాసాలన్నీ అరచేతిమందంతో దుమ్ము,దూళితో నిండిపోతున్నా పట్టిం చుకునే నాధుడే లేడని ప్రజలు వాపోతున్నారు.

**కళ్ళు తెరిస్తే ప్రమాదమే...**

హుజూర్‌నగర్ నుండి మిర్యాలగూడ రోడ్‌పైకి ప్రయాణి కులు వెళ్ళాలంటేనే భయాభ్రాంతులకు గురవుతున్నారు. వాహనదారులు పట్టణం నుండి సుమారు రెండు కిలోమీ టర్ల మేర రోడ్డు వెంట ఉన్న రైస్‌మిల్లుల నడుమ ప్రయాణం చేయవల్సిఉంటుంది. వాహనదారులు,పాదాచారులు, ఏమాత్రం కన్ను తెరిచినా కంట్లో దుమ్ము,ధూళి, బూడిద నిండి ఘోరప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోవైపు రైస్‌మిల్లుల నుండి వచ్చే వరిపొట్టు గొట్టాలు రోడ్డుకు అనుకొని ఉండటం... ఇటీవలె నూత నంగా రోడ్డు వెంట ప్లాంట్లు నిర్మించడంతో అటుగా వెళ్ళే ప్రతిఒక్కరూ దుమ్ము,ధూళిభారీన పడుతున్నారు.

**వండిన వంటలన్నీ బూడిదపాలు...**

హుజూర్‌నగర్ పట్టణంలో అత్యధిక ప్రజలు నివాసం ఉండే ఆయా కాలనీల వాసులు క్షణకాలం పాటు కూడా బయట నిలబడలేని పరిస్థితులు నెల కొన్నాయి. ఇంట్లోని ఆహారపదార్థాలు నిల్వ చేసిన నీరు అంతా పూర్తిగా బూడిదమ యంగా మారుతున్నాయి. రైస్‌మిల్లుల నుండి గాలిలో కలిసే పొట్టు,సన్నని నూకతో కలుషి తమైన గాలిని పీల్చి ఈ పరిసర ప్రాంతాల లోని ప్రజలందరూ నిమోనియా,చాతి సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ఆరుబయట ఆర వేసిన బట్టలు అన్ని కూడా దుమ్ముతో నిండుతున్నాయి. అంతేకాక ప్రజలు చర్మవ్యాధుల బారీన పడుతున్నారు. కంటి సంబంధిత వ్యాధులతోపాటు, తరచు అనారోగ్యానికి గురవుతున్నారు.

**వసతిగృహాల విద్యార్థుల గోస వర్ణణాతీతం...**

రైస్‌మిల్లుల సమీపంలో ఉన్నటువంటి ఎన్‌ఎస్‌పి క్యాంపు హైస్కూల్, సీతారాంనగర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల, ఎస్‌సి బాలికల,బాలుర వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థుల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయని చెప్పవచ్చు. మిల్లుల నుండి వచ్చే దుమ్ము,ధూళి,బూడిదతో విద్యార్థులు సాయంత్రం ఆరుబయట కూడా కూర్చొని చదువుకోలేని పరిస్థితి నెలకొంది. గతంలో ఈ వసతిగృహాల విద్యార్థులు ధర్నాలు,రాస్తారోకోలు చేసినప్పటికీ సదరు రైస్‌మిల్లుల యాజమాన్యాలు నేటి వరకు ఖాతరు చేయకపోవడం గమ నార్హం. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో ఫుడ్‌పాయిజన్ సంఘటనలు జరిగిన నేపథ్యంలో స్థానికంగా రైస్‌మిల్లుల నుండి వచ్చే కలుషిత వ్యర్థాలు(లుక్కపురుగులు)వల్ల విద్యా ర్థులు తినే ఆహారపదార్థాలలో పడే ప్రమాదం ఉందని స్థాని కంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు కళ్లకుగంతలు !**

ఇంత తంతు జరుగుతున్నా వేలాది మంది ప్రజలు ఇబ్బం దులకు గురవుతున్నా కానీ పర్యావరణాన్ని కాపాడవల్సిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పనిచేస్తుందా..! అనే అనుమా నాలు ప్రజల నుండి కోకొల్లలుగా వ్యక్తమౌతున్నాయి. భవ నాలన్నీ బూడిదకుప్పలుగా మారుతున్నా, కాలుష్యం నియంత్రణ మండలి వారు ఒక్కసారి కూడా తొంగి చూడక పోవడం విడ్డూరంగా ఉంది. సంబంధిత అధికారులు సదరు విషయంపై చర్యలు తీసుకోకపోతే స్థానికంగా కాలు ష్యానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్థానిక ప్రజాసంఘాలు, కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని భువనగిరి ఎమ్మెల్యే కుంభవ అనిల్ కుమార్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి రమణరావు ఆదివారం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల నరసింహ, ఉపాధ్యక్షుడు మీసాల కృష్ణ, పోచంపల్లి విక్రమ్, మీసాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ 15వ వార్డ్ నిరుపేద కుటుంబంనికి చెందిన బల్లసిద్ధి రాములు అనారోగ్యంతో భాధపడుతూ మృతి చెందాడు. ఈ మేరకు మాజీ కౌన్సిలర్, జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ వారి మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబం సభ్యులు కొడుకు బల్ల స్వామి కీ పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. వస్తుపుల అభినేయ, శ్రవణ్, సాయి, నిఖిల్, నగేష్, శ్రీను పాల్గొన్నారు.

## పడిపూజ మహోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరి:** గంజ్ మార్కెట్ యార్డ్‌లో శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 12వ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. సుమారు 2300 అయ్యప్ప స్వాములు, భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతం షెట్టి వెంకటేష్, వైస్ చైర్మన్ మాయ దశరథ, కౌన్సిలర్ చెన్న స్వాతి, మహేష్, తంగాలపల్లి శ్రీవాణి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు



**ప్రజాపక్షం/చింతలపాలెం:** విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలకు కూడా హాజరై మంచి ప్రతిభను కనబర్చాలని చింతలపాలెం మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నిర్వహించిన ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు 64 మంది విద్యార్థులు హాజరైనారు.

# వ్యాయామంతోనే జీవితం ఆరోగ్యం



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** వ్యాయుము మానవ శరీరానికి చక్కని ఔషధం అని ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షులు న్యాయవాది రజిముద్దిన్ అన్నారు.ఆదివారం పట్టణంలోని స్థానిక ఓల్డ్ కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనివర్సల్ జిమ్ ను ప్రారంభించి మాట్లాడుతూ మనిషి జీవితంలో ఉదయాన్నే నిద్ర లేచిన నుండి అర్ధరాత్రి వరకు ఉరుకులు పరుగులతో జీవనం వ్యాయామం చేయడం కొనసాగుతుందని ఈ సందర్భంలో మానసికంగా శారీరకంగా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా జిమ్ కెళ్ళి వ్యాయమం చేస్తే ఆరోగ్యంగా జీవించవచ్చని ఆయన సూచించారు, నేటి యువత ఆరోగ్యాన్ని దృఢంగా చేసుకునేందుకు జిమ్ కు వెళ్లేందుకు పై ఆసక్తి చూపుతున్నారని అదేవిధంగా శరీర బరువును తగ్గించుకునేందుకు వ్యాయామం చేయడం జిమ్ కి వెళ్ళడం తప్పనిసరి అయిందని ఆయన వెల్లడించారు, ఈ కార్యక్రమంలో జమ్ నిర్వాహకులు, మున్నా ,నజీరుద్దీన్ ,మోహిత్ల్, నవీన్ చారి, మొహమ్మద్ ఇతిహాజ్, పరేజ్, ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/కోదాడ:** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కెఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధికి మందులేదని, నివారణ ఒక్కటే మార్గమని, అందుకే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వ్యాధి బారిన పడిన వారిని సమాజం దూరం చేయవద్దని, ఆదరించాలని అన్నారు. వైద్య శాలకు వెళ్లినప్పుడు ఒకరు వాడిన సూదిని, సిరంజిని మరొకరికి వేయవద్దని అన్నారు. కలుషిత రక్తాన్ని ఆరోగ్యవంతులకు ఎక్కించవద్దని, ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుందని, శరీర ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఎయిడ్స్ బారీన పడిన రోగులు మంచి ఆహారం తీసుకుని ఆరోగ్య సుత్రాలు పాటించాలని అన్నారు. ఈ వ్యాధిపై జాతీయసేవా పథకం వాలంటీర్లు బ్యానర్లు, పోస్టర్లు, ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.యాదగిరి, డిఎస్‌రావు, దస్లీ, వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల ద్వారా జ్ఞాన సముపార్జన



**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కలిసి ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే గ్రంధ్రాలయాన్ని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.నర్సింహ్మా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ తుమ్మలపల్లి గ్రంథాలయంలో గొప్ప గొప్ప పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచడం పట్ల వ్యక్తిగతంగా నాకు ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. గ్రంథాలయాల ద్వార జ్ఞానాన్ని సంపాధించవచ్చునని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత ఇలాంటి గ్రంధ్రాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కాలేజీ లెక్చరర్ కురుపాటి శివకోటి , బోయపల్లి రాజు ,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్‌లు రద్దు చేయాలి...నర్సింహ్మా

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ నియోజకవర్గ పరిధిలో ఆరోగ్య, విద్యా శాఖలలో స్థానికంగా పనిచేస్తున్న వారిని ఉన్నతాధికారులు రాజకీయ అండదండలతో లంచాలు తీసుకొని అక్రమ డిప్యూటేషన్ ఇవ్వడం వలన స్థానిక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని తాటికోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న టీచర్‌ను డిప్యూటేషన్ ఇవ్వడం వలన ఆ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వేరే టీచర్ లేక తీవ్ర ఆందోళన చెందుతున్నారని, వివిధ మండలాల్లోని ఆరోగ్య కేంద్రాలలో ఉన్న డాక్టర్లు, నర్సులను డిప్యూటేషన్‌పై పంపించడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విధమైన అక్రమ డిప్యూటేషన్‌లు రద్దు చేసేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని లేని పక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని డిమాండ్ చేశారు.

## స్ఫటిక లింగాలకు రుద్రాభిషేకం



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** కార్తీక అమావాస్య సందర్భంగా ఆదివారం పట్టణంలోని స్థానిక శ్రీ శంకర గోశాలలో పార్దివ లింగం స్పటిక లింగాలకు రుద్రాభిషేకం రుద్ర హోమం మృత్యుంజయ పంచాక్షరి సుదర్శన నరసింహ మహాలక్ష్మి దుర్గ శ్రీనివాస విద్య నవగ్రహ హోమం పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాపోలు శ్రీనివాస్ భాస్కర్ గణేష్ విజయ్ మోహన్ పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకుల పంపిణీ

**ప్రజాపక్షం/చండూరు:** సమాజంలో ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ యొక్క ఆశయ లక్ష్యం అని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 12వ నెల నిత్యవసర సరుకులను ఆదివారం చండూరులోని గాంధీజీ విద్యా సంస్థల యందు పింపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి , బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఒసి అందజేత



**ప్రజాపక్షం/చండూరు /గట్టుప్పల :** మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామానికి చెందిన గొరిగె మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగ వెంటనే స్పందిన రాజగోపాల్‌రెడ్డి వైద్య ఖర్చుల కోసం 2లక్షల 50వేల రూపాయల ఎల్‌వోసి మంజూరు చేయించి ఆదివారం మల్లయ్య కూతురు గొరిగె అనూశకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి సత్తయ్య, అక్కెనపల్లి వీరయ్య, బెదరకోట శ్రీనివాసులు , గిరి శంకర్ , బండారి ఆంజనేయులు , పగిళ్ల కోటి, గొరిగె స్వామి , బొట్ట పెద్దులు , బోయపల్లి సత్తయ్య, వీరమళ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పునరుద్ధరించే ఇందన వనరుల వినియోగం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని మహియ ప్రథమ స్థానంను, ఎస్సి గురుకుల విద్యార్థిని లలిత ద్వితియ స్థానంను, జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి వేణుగోపాల్ తృతియ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులకు ఎంఈవో ఆర్ నాగేశ్వర్‌రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, యాదయ్య, గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 100వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/దేవరకొండ:** డిసెంబర్ 26వ తేదిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయూ జిల్లా ఉపాధ్యక్షులు మొగిళ్ల వెంగలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ 100వ వార్షికోత్సవాల సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండలంలో వార్షికోత్సవాల వాల్ రైటింగ్ నిర్వహించారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో నిరంతరం పేద ప్రజల సంక్షమం, హక్కుల కోసం ఉద్యమించిందని అన్నారు. ఈనెల 26న దేవరకొండలో నిర్వహించే కవాతులో పార్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ అండ

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ అండగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాసరాబాద గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఒగ్గు లచ్చు బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులకు రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సైదులు, పూజర్ల రవి, సుహాన్ రాజు, చింత భాస్కర్, దంతాల నరేష్, లింగయ్య, సతీష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కానికి కృషి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర బాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గౌరి శంకర్ రావులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2లో ఇటీవల పదోన్నతి పొందిన ఇపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్రిపల్లి రమేష్, ఉపాధ్యక్షులు వీరయ్య, నాయకులు సత్తయ్య, రాములు, బాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శ్రీ పాండురంగ కుమ్మరి వృత్తిదారుల సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీలకంఠం నరేష్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా సిలివేరు గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఊట్కూరి రమేష్, కోశాధికారిగా నీలంకంఠం కిష్టయ్యలు ఎన్నికయ్యారు. సంఘం బలోపేతం కోసం నూతన కార్యవర్గం పాటుపడాలని కుల సంఘం పెద్దలు సూచించారు. ఎన్నిక కార్యక్రమంలో ఎన్ ముత్తయ్య, ఎన్ నర్సింహ్మా, ఎస్ లింగయ్య, ఎస్ సత్తయ్య, ఎన్ లింగస్వామి, ఎస్ బాలకృష్ణ, ఎన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/ రామన్నపేట: ఇటీవల పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన శోభనాద్రిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకింది శేఖర్‌రెడ్డి హైద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం శేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.



## గ్యాస్ సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు వంట పోటీలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హెచ్‌పీ, ఇండేన్, భారత్ గ్యాస్ ఏజెన్సీల ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణకాలనీ హరివిల్లు అపార్ట్‌మెంట్‌లో ఆదివారం మహిళలకు సురక్షిత గ్యాస్ వినియోగం , 1906 గ్యాస్ అత్యవసర నెంబర్ వినియోగం, వంటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌పీ గ్యాస్ డీలర్ ప్రతాప్ మాట్లాడుతూ మహిళలు సురక్షిత విధానంలో వంట చేయాలని గ్యాస్ పైపు రెగ్యులేటర్ తనిఖీ చేస్తూ ఉండాలని, సొంతంగా రిపేర్ చేసుకోవద్దని, ఏజెన్సీలు వచ్చినప్పుడు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో గుడిపాటి నవీన్, గుడిపాటి అనిత, నరేందర్, విజయ్‌కుమార్, భాగ్యలక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో విశ్వబ్రహ్మణునులకు అన్యాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సమగ్ర సర్వేలో విశ్వబ్రాహ్మణ కులం కాకుండా వృత్తిపరంగా వేర్వేరు కులాలను చేర్చి సర్వే చేయడంపై రాష్ట్ర హైకోర్టు స్పష్టతనిచ్చిందని విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరచారి అన్నారు. ఆదివారం ఆయన రాష్ట్రంలో బీసీ కులాలను వర్గీకరించిన జీవోలో వృత్తులైన కంసాలి, వడ్ల, కంచరి, కుమ్మరి, శిల్పిలను విశ్వబ్రాహ్మణ కులంగా పేర్కొంటూ సీనియర్ అడ్వకేట్ పెందోట శ్రీనివాస్ వేసిన పిటీషన్‌పై హైకోర్టు స్పష్టంగా తెలిపిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సర్వేలోని ఫారాల్లో విశ్వబ్రాహ్మణ కులం కాకుండా వృత్తులను అనుసరిచంఇ కంసాలి, వడ్ల, కంచరి, శిల్పిలను వేర్వేరు కులాలుగా పేర్కొందన్నారు. దీంతో ప్రభుత్వ పథకాల్లో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు ఉత్తర్వుల వల్ల విశ్వబ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాన్జోజు శ్రీనివాసచారి, ఆకవరం శ్రీనివాసచారి, చొల్లేటి చంద్రశేఖరచారి, పాండురంగాచారి, ప్రభాకరచారి, రాఘవచారి, వెంకటేశ్వర్లు, ఉదయ్, ఉపేందర్, వెంకటాచారి, శ్రీకాంతాచారి, ఉపేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 2,3,4 తేదీల్లో పట్టణంలో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని అందుకు సీపీఎం జిల్లా మహాసభలు వేదిక కానున్నాయన్నారు. ఈ మహా సభలకు పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి లు హాజరవుతున్నందున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, శశిధర్‌రెడ్డి, మహేష్, శంకర్, రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్లకు భద్రత కల్పించాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ఫ్లాట్లు కొనుగోలు చేసే కస్టమర్లకు వెంచర్ యజమానులు ఒక భద్రత, నమ్మకం కల్పించాలని సియోర డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరీగారి జైపాల్ రెడ్డి, చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి మండలం హన్మపూరం గ్రామంలో 35 ఎకరాల సీయోరా ఈ లైట్ వెంచర్లో బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలుదారుల పట్ల డైరెక్టర్లు, ఏజెంట్లు బాధ్యతగా ఉండాలన్నారు. ప్రజల నమ్మకంతో 2013 సంవత్సరం నుండి ఇప్పటి వరకు యాదాద్రి జిల్లాలో 18 వెంచర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వెంచర్లు ఎలాంటి సమస్య లేకుండా రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి సౌకర్యాలు అన్ని కల్పించడం జరుగుతుందన్నారు. సియోర శక్తి కౌంట్, శ్రేయస్ వెంచర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. డెవలపర్స్‌లో పనిచేసే డైరెక్టర్లు ఏజెంట్లు అందరూ సహకరించాలని కోరారు. డెవలపర్స్ పట్ల ప్రజల్లో ఇంకా నమ్మకం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ, శంకర్, లక్ష్మణ్ రెడ్డి, సరిత, సుబ్బారెడ్డి, సందీప్, సురేష్, జానకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా 610 తరగతి విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు పైన స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలకు ఎంపీడీవో యాకుబ్‌నాయక్, తహసీలాదర్ లాల్‌బహదూర్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు సోమవారం ఉదయం 10గంటలకు భువనగిరి వెన్నెల కళాశాలలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఆర్‌పీ పాల్వంచ హరికిషన్, శ్రీనివాసచారి, సీఆర్‌పీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపేందర్‌రెడ్డికి నివాళులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన బిఆర్‌ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి కీసర వేణుగోపాల్ రెడ్డి తండ్రి కీసర ఉపేందర్ రెడ్డి ఆదివారం అనారోగ్యంతో మరణించారు. ఆయన పార్థీవదేహానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో బిఆర్‌ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, జీడి భిక్షం, కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహజన్, సాగర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆధ్యాత్మికత సన్మార్గంలో నడిపిస్తుంది



**ప్రజాపక్షం/కోదాడ:** ఆధ్యాత్మికత చింతనతో పాటు ధ్యానం మానవులను సన్మార్గంలో నడిపిస్తుందని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ జోనల్ కోఆర్డీనేటర్ సిహెచ్ శివ ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తమ్మర బండపాలెంలో నిర్వహించిన వనభోజన కార్తీక సమారాధనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో మానవీయ విలువలను పెంపొందిస్తున్నామని తెలిపారు. అనంతరం మహిళలు, చిన్నారులకు ఆట పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రంలో సంస్థ సెంట్రల్ కోఆర్డీనేటర్ డాక్టర్ శివరాం ప్రసాద్, డాక్టర్ రామారావు, కనకదుర్గ లక్ష్మి నరసింహాచార్యులు, నారాయణరెడ్డి, చింతకుంట లక్ష్మి నారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పాండురంగారావు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మున్సిపల్ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచ్ 2006/07 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు ఎస్ఎస్సి బాల్య జీవితం చాలా గొప్పదని ఉన్నత విద్య అభ్యసించడానికి ఇదే ఆధారమని పాఠశాల మధుర జ్ఞాపకాలను తరగతి గది పాఠ్యాంశాల అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరకొండ అశోక్, ఏలే ఉమాశంకర్, దోర్నాల శ్రీనివాస్, దేవరకొండ దయాకర్, పూర్వ విద్యార్థులు రజిని, లలిత, శోభ, శ్రీలత, శ్రీవాణి, కవిత, ఝాన్సీ, సౌజన్య, స్వాతి, శ్వేత, తేజ, లక్ష్మి , భవాని, నాజియా, సరిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రజాపక్షం/మోటకొండూర్:** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం పురస్కరించుకొని మోటకొండూరు మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కేతి రెడ్డి రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ సంధర్బంగా మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి ప్రథమ బహుమతి పి.రాకేశ్, ద్వితీయ బహుమతి ఎన్.దివ్య, తృతీయ బహుమతి తేజస్విని గెలుపొందినట్లు రఘురాం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాస రాజశేఖర్ రెడ్డి, యండి ఫరూక్, కట్కూరి రమేష్, మండల సీఆర్‌పీలు సత్తి రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు క్రిష్ణయ్య త్యాగం చిరస్మరణీయం



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోలీసు క్రిష్ణయ్య చేసిన త్యాగం చిరస్మరణీయమని పట్టణ సిఐ రాము అన్నారు. ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో క్రిష్ణయ్య 15వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిష్ణయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మలిదశ ఉద్యమకారులు వెంకటనారాయణ ముదిరాజ్, సత్తయ్య, వీరబాబు, మట్ట య్య, వీరబాబు, నాగార్జున, మల్లయ్య, వెంకన్న, సీతారాములు, లక్ష్మయ్య, నరసింహారావు, రామ నర్సయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ కిష్టయ్య చిత్ర పటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాటూరి అశోక్, గద్దె నర్సింహ, ఎనబోయిన జంగీర్, ఉడుత భాస్కర్, కనక బాలరాజ్, బీసుకుంట్ల సత్యనారాయణ, కుక్కదుగు పద్మ, బోయిని బాలరాజ్, పిట్టల రాములు, బొబ్బిలి ఉమా మహేశ్వర్, గోరెంకల శివశంకర్, దిడికడి



భగత్, పిట్టల బాలరాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా ఆదివారం భూదాన్ పోచంపల్లిలో మండల ముదిరాజ్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ్ల భాస్కర్ ముదిరాజ్, జింకల బసవయ్య, శెట్టి శ్రీనివాస్, జినుకల యాదగిరి ముదిరాజ్, చింతల రామచంద్రం, వనం అశోక్, జింకల భాష, శ్రీనివాస్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/డిండి;** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర మలిదశ ఉద్యమ అమరుడు, పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని డిండి ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పొలం శ్రీను, బలముల ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటి హాల్‌లో పోలీస్ కృష్ణయ్య 15వ వర్దంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తవిటి సుధాకర్, కటికల శ్రీను, సహాయ కార్యదర్శి శ్రీను, కోశాధికారి మల్లేష్, ఆడిటర్ సాయి బాబ, చంద్రయ్య, సైదులు, అంజి, సందీప్, నరేష్, సందీప్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** మలిదశ తొలి అమరుడైన పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ వెలుగు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గడియారం లో గల అమరవీరుల స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీ య చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్, సీనియర్ నాయకులు కేశబోయిన శంకర్ ముదిరాజ్ లోకనబోయిన రమణ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కోట్ల సునీతా దేవి ,వెలుగు యాదయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.



## నరసింహ్మాయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/ నిడమనూరు:** నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల నరసింహయ్య నాల్గవ వర్ధంతిని నిడమనూరు మండలం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిధి వేంపాడు వద్ద గల నరసింహయ్య విగ్రహానికి నరసింహ తనయుడు మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్, కేతావత్ బిక్షానాయక్, రవి, జయమ్మ పాల్గొన్నారు.

## పట్టుదలతో లక్ష్యసాధన




**ప్రజాపక్షం/ కొండమల్లేపల్లి;** కృషి, పట్టుదల, నిరంతర సాధనతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని జాతీయ మానవ హక్కుల విభాగం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు. జడ్జిగా ఎంపికైన నూతనగంటి తేజస్విని ఆదివారం మండల కేంద్రంలోని ఎన్‌హెచ్ఆర్‌సి కార్యాలయంలో ఎన్‌హెచ్ ఆర్‌సి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా ట్రెజరర్ పెద్దిశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బండి నరేష్, నియోజకవర్గ అధ్యక్షులు ముషిని అంజన్, మండల అధ్యక్షుడు బచ్చనబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## బాలమల్లేష్ మృతి సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్కా బాలమల్లేష్ మరణించడం సిపిఐ పార్టీకి పేద ప్రజలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్ అన్నారు. యాదగిరిగుట్టలో సిపిఐ మండల కమిటి ఆద్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీదర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబొయిన మహేందర్, మున్సిపల్ కో ఆప్షన్ పేరబొయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, గోరేటి రాములు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్:** తెలంగాణ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అకాల మృతికి మోటకొండూర్ మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ ఆధ్వర్యంలో బాలమల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదా గాని మాణిక్యం, మోటకొండూరు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి బొలగాని అశోక్, మండల కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు బీరకాయల మల్లేశ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ గుండెపోటుతో మరణించడం సిపిఐ పార్టీకి, కుటుంబానికి తీరనిలోటు అని బాల మల్లేష్ మృతి పట్ల సిపిఐ డిండి మండల సమితి పక్షాన సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు శైలేష్, విజేందర్, కార్యవర్గ సభ్యులు రవీంద్రశర్మ, వెంకటేశ్వర్లు, శ్రీనయ్య తెలిపారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అకాల మరణం బాధాకరం అని బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు బొడ్డుపల్లి జయంత్ అన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని బాలాజీ విజ్ఞాన మందిర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 20072008 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. సమావేశానికి ముందు కరస్పాండెంట్ కీ.శే. లోడి స్వామి సార్ కు, వారితోటి విద్యార్థులు మెరుగు మల్లేశం, సోలిపురం రామ్ రెడ్డి, నరసింహారెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు లోడి భాస్కర్, ఎలిమినేటి నరసింహ, లోడి శ్రీనివాస్, ముద్దసాని వెంకటస్వామి, సోలిపురం వెంకట్ రెడ్డి, వనం నరసింహ, చెరుకు విష్ణు, పరకాల రమేష్, మల్లం విజయ పాల్గొన్నారు.



## అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని కొల్ ముంతల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి, సర్పంచ్ మాడ్గుల యాదగిరి లక్ష్మి దంపతుల కుమారుడు అజయ్ పుట్టినరోజు సందర్భంగా వారు ఆదివారం అయ్యప్ప స్వా ములకు అన్నప్రసాద వితరణ చేశారు. చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, తోటపల్లి కృష్ణ స్వామి అయ్యప్ప స్వాములతో కలిసి ఆ పుణ్య దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, ఆశీర్వదించారు. స్వాములు కుమార్ స్వామి, లింగయ్యస్వామి, గోర్యస్వామి పాల్గొన్నారు.

## ఓపెన్‌స్కూల్ సద్వినియోగం



**ప్రజాపక్షం/కోదాడ:** చదువు మధ్యలో నిలిపివేసి పనులు చేస్తూ చదువుకోవాలనుకునే వయోజనులకు ఓపెన్‌స్కూల్ వరం అని కోదాడ ఎంఇవో సలీంషరిఫ్ అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సెంటర్‌లో అభ్యాసకుల తరగతులను ప్రారంభించి మాట్లాడారు. సెలవు దినాల్లో ఆదివారం జరిగే తరగతులను అభ్యాసకులు హాజరుకావాలని, కనీసం తరగతులకు హాజరుకాని వారికి పరీక్ష ఫీజు కట్టించుకోరని అన్నారు. రెగ్యూలర్ విద్యతో సమానంగా గుర్తింపు ఉన్న ప్రభుత్వం కల్పించే ఓపెన్ కోర్సులను చదివి ఉద్యోగ అవకాశాలతో పాటు పదొన్నతులు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మార్కేండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన డిసిసిబి డైరెక్టర్



**ప్రజాపక్షం/చింతలపాలెం:** కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీలో తగిన సముచిత స్థానం కల్పిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ జెఎసి కన్వీనర్, డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుండారపు రాముడుతో పాటు మరో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, గోపిరెడ్డి నాగార్జునరెడ్డి, మందాప్రసాద్, కోట్యా నాయక్, నజ్మాసైదా, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోవును పూజించిన ప్రాంతం...



**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్):** సకల దేవతలకు నిలయమైన గోవును పూజించిన ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మలు అన్నారు. ఆదివారం మండలంలోని పాత సూర్యాపేట స్టేజీ సమీపంలోని శ్రీ సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో కార్తీక మాసం బహుళ అమావాస్య పురస్కరించుకోని గోపూజ నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు పబ్బా ప్రకాష్‌రావు, సోమా శ్రీశైలం, అశోక్, గోపారపు రాజు, వెంకటేశ్వర్లు, సోమయ్య, రామయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, శివకుమార్, రమేష్, పూర్ణచందర్, సోమయ్య పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లి:** నల్లగొండ జిల్లా సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో పిఏ పల్లి మండలం రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. రాంపురం, నేనావతండా ,ఫకీర్ పురం ,పొగాకు వారి గూడెం గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి వైద్య సేవలు పొందారు. వైద్య శిబిరాన్ని మాజీ ఎంపిపి సత్యనారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు తెర పర్వత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శివాజీ, లక్ష్మణ్ ,భీముడు ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.